అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# అనంత ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాసరావు






కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ

అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.శ్రీనివాసరావు బుధవారం తన ఛాంబరులో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలపై అవగాహన చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. చట్టబద్ధంగా, న్యాయపరంగా వ్యవహరిస్తామని చెప్పారు. సామాన్యులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా ప్రశాంతంగా ఉండేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీసు సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తామన్నారు. పోలీసు సిబ్బంది, వారికుటుంబాల కోసం జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. వేసివిని దృష్టిలోఉంచుకుని విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బంది పడకుండా వారికి కళ్లజోడు, హ్యాండ్‌గ్లవ్స్, క్యాప్స్, వాటర్ బ్యాటిళ్ల, తదితర సురక్షిత వస్తువులు కలిగిన కిట్లను తక్షణమే ఇవ్వాలని అదనపు ఎస్పీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ**

నూతన ఎస్పీగా కె.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ఉన్న జిల్లాకలెక్టరు ఎం.గౌతమిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టరుతో జిల్లా సమస్యలపై మాట్లాడారు.

**ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ కె.శ్రీనివాసరావుకు పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు (ఎ.ఆర్), డీఎస్పీలు ఆంథోనప్ప, ఆర్ల శ్రీనివాసులు, ప్రసాదరావు, ఎస్బీ సిఐలు చక్రవర్తి, ఇందిర, ఒన్‌టౌన్ సిఐ రవిశంకర్‌రెడ్డి, పిసిఆర్ సిఐ దేవానంద, సెబ్ సిఐలు నరసానాయుడు, నాగేంద్రప్రసాద్, టెక్నికల్ విభాగం ఎస్ఐ సుధాకర్‌యాదవ్, ఆర్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, మిగతా 4 లో

# జనసంద్రం సగం ఖాళీ..!

- యువగళం బహిరంగ సభాస్థలి నిండని వైనం. - పాదయాత్ర ఆశాజనకం..బహిరంగ సభ నిరాశాజనకం





మహిళా వ్యవసాయ కూలీలతో నారా లోకేష్ , యువగళం పాదయాత్రలో నవతరం



బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

తాడిపత్రి, మార్చి 12, ప్రభాతవార్త:

యువగళం పాదయాత్రలో భాగంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాయలచెరువులో బుధవారం చేపట్టిన బహిరంగ సభా స్థలి సగం ఖాళీగా కనిపించింది. స్థానిక నాయకులు రాయలచెరువును జన సంద్రం చేస్తామని పలికిన ప్రగల్బాలు మాటలకే పరిమితమయ్యాయి. బుధవారం 68వ రోజు పెద్దపప్పూరు మండలం పసలూరు నుంచి ప్రారంభమైన లోకేష్ పాదయాత్రకు దారి పొడవునా నీరాజనాలు పలికిన జనం బహిరంగ సభలో ఆ స్థాయిలో కనిపించకపోవడం గమనార్హం. పసలూరు నుంచి కొట్టాలపల్లి, కమ్మవారిపల్లి, నగరూరు మీదుగా తూట్రాళ్లపల్లి శిబిరం వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులతో ఆయన ముచ్చటించారు. కమ్మవారిపల్లిలో నిరుద్యోగ సమస్య గురించి, నగరూరులో నకిలీ పత్తివిత్తనాలతో నష్టపోతున్న వైనం గురించి, యాడికిలో అవసరమైన జూనియర్ కళాశాల గురించి స్థానికులు అడగడంతో నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన దృష్టికి స్థానికులు తెచ్చిన సమస్యలనన్నింటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. రాయలచెరువుకు చేరుకున్న లోకేష్ బృందానికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఇంత వరకూ బాగానే ఉన్నా బహిరంగ సభకు ఎంపిక చేసిన స్థలాన్ని జనసంద్రంతో నింపుతామని గొప్పలు మిగతా 4 లో

# ప్లాస్టిక్ వాడక నిర్మూలన కోసం సహకరించండి

- టాస్క్‌ఫోర్స్ నిఘా నీడలో నిరంతరం దాడులు కొనసాగుతాయ్.. - సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా వుంచుతాం...
- సీజ్ చేసిన 3టన్నుల ప్లాస్టిక్‌ను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అప్పగింత - నగరపాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి








సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ , సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను ఐచర్ వాహనాల్లో తరలిస్తున్న దృశ్యం , గోడౌన్‌లో డంప్ చేసిన ప్లాస్టిక్

అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

నగరంలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్‌ను నిర్మూలించడానికి వ్యాపార, వినియోగదారులు సహకరించాలని, విక్రేతలపై నిరంతరం నిఘా వుంచి దాడులు కొనసాగుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాజు రోడ్డులో మహాలక్ష్మి, మహావీర్ ట్రేడర్స్ పేరుతో నిర వ్హహించే ఇరువురు షాపుల యాజమాన్యం నుంచి గోప్యంగా అందిన సమాచారం మేరకు మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్‌తో పాటు కార్యాలయ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి డాక్టర్ గంగాధర్‌రెడ్డితో పాటు సచివాలయ సిబ్బంది దాడులు నిర్వహించి దాదాపు 3 టన్నుల ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని షాపులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను బుధవారం పోలీసు, రెవెన్యూ, యాజమాన్య సమక్షంలో కమిషనర్ పంచనామా నిర్వహించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు అప్పగించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈ షాపుల నిర్వాహకులకు రూ.50వేలు జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అప్పజెపుతున్నామని, వారు ఈ ప్లాస్టిక్‌ను అల్ట్రాటెక్ సిమెంట్ మిగతా 4 లో

# ఇబిసి నేస్తం నగదు బదిలీ

-లబ్దిదారులకు రెండవ విడత చెక్కు పంపిణీ -జిల్లాలో 21,539 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.32.31 కోట్లు జమ -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి







ముఖ్యమంత్రి సందేశపత్రాన్ని చూపుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి , ఇబిసి చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

45 ఏళ్లు దాటిన అగ్రవర్ణ పేద మహిళలకు ఒక్కొక్కరికి ప్రతి సంవత్సరం 15 వేల రూపాయల ఆర్థికసాయం అందించే ఇబిసి నేస్తం రెండవ విడత నగదు బదిలీ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ప్రకాశం జిల్లా మార్కాపురం బహిరంగసభ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి రెండవ విడత ఇబిసి నేస్తం సొమ్ము బదిలీ చేసిన అనంతరం కలెక్టరేట్‌లో లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చెక్కు పంపిణీ చేసి ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ఇబిసి నేస్తం రెండవ విడత ద్వారా జిల్లాలో 21,539 మంది లబ్దిదారులకు 32.31 కోట్ల రూపాయలు మిగతా 4 లో

# వైఎస్ జగన్‌పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే..!

- వారికి జగన్ అపాయింట్ మెంట్ కూడా దక్కలేదు
- టీడీపీ అధికారంలోకి వస్తే.. రెడ్డి కార్పోరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం
- పేద రెడ్లను ఆదుకుంటాం - రెడ్డి సామాజిక వర్గ ప్రతినిధుల ముఖాముఖిలో నారా లోకేష్






రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధుల ముఖాముఖిలో సమస్యలు తెలుసుకుంటున్న నారా లోకేష్ , వారిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న నారా లోకేష్



పలు సమస్యలపై నారా లోకేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు

అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ జగన్ పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే. కాంట్రాక్టులు చేసి రెడ్లు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చారు. జగన్‌పాలనలో కనీసం రెడ్డి సామాజిక వర్గానికి అపాయింట్ మెంట్ కూడా దక్కడం లేదు. ఎన్నికల్లో వైఎస్ జగన్ సీఎం అయ్యేందుకు రెడ్లు ఎంతో కష్టపడినా వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూసించి టీడీపీ ప్రభుత్వమే. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెడ్డి సామాజిక వర్గం కోసం ఏర్పాటు చేసిన రెడ్డి కార్పోరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించి అన్ని సంక్షేమ కార్యక్రమాలు వారికి అమలు చేస్తామని, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో యువగళం పాదయాత్రలో భాగంగా తూట్రాలపల్లి గ్రామంలో రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులతో యువనేత నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి ఎన్టీ రామారావుపైనే పోటీ చేశారు. అయితే మేము జేసి ప్రభాకర్‌రెడ్డిని రాజకీయ ప్రత్యర్థిగానే చూశామని, ఏనాడూ వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడలేదన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నారా చంద్రబాబునాయుడులు కూడా ఏనాడూ వ్యక్తిగత దూషణలకు పోలేదు. ప్రస్తుతం రాష్ట్రమంతా తాడిపత్రిలో మిగతా 4 లో

# వైఎస్ఆర్ ఈబిసి నేస్తం క్రింద 24.70 కోట్లు పంపిణీ

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు




మహిళలకు మెగా చెక్‌ను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ ఈబిసి నేస్తం పథకం ద్వారా 16,467 మంది లబ్దిదారులకు రూ.24.70 కోట్లు లబ్ది చేకూరినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వైఎస్ఆర్ ఈబిసి నేస్తం క్రింద 45 నుండి 60 సంవత్సరాల మధ్యవయస్సు కలిగినమహిళలకు రెండవ మిగతా 4 లో

# ధర్మవరంలో పాలెగాళ్ళరాజ్యం నడుస్తోంది

- దేశాన్ని కాపాడే జవాన్‌కే ఇక్కడ రక్షణ లేదు - గోనుగుంట్ల సూర్యనారాయణ



చికిత్సపొందుతున్న సమరసింహారెడ్డిని పరామర్శిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్; ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ధర్మవరంలో పాలెగాళ్ళ రాజ్యం నడుస్తోందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. మంగళవారం మండలపరిధిలోని తుమ్మల గ్రామానికి చెందిన సిపాయి సమరసింహారెడ్డిపై వైసిపి నాయకులు దాడిచేసిన విషయం తెలిసిందే. తీవ్రగాయాలతో అనంతపురంలోని పావనీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమరసింహారెడ్డిని గోనుగుంట్ల బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఖర్చులకు రూ.50వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడే జవాన్‌కు ధర్మవరంలో రక్షణ లేదంటే ధర్మవరం దుస్థితి ఎలా ఉందో స్పష్టమవుతోందని ఆయన వాపోయారు. దౌర్జన్యకర సంఘటనలతో ప్రజలను భయపెట్టి వచ్చే ఎన్నికల్లో గెలవాలని ఎంఎల్ఎ కేతిరెడ్డి ధర్మవరంలో భయానక పరిస్థితులు సృష్టిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరంలో భయపడుతూ బతకాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదంలో ధర్మవరం మరో పాకిస్థాన్‌గా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని ఎవ్వరూ హర్షించరని ఏ దౌర్జన్యకారుడూ బాగుపడిన దాఖలాలు చరిత్రలో లేవన్నారు. పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన సూచించారు. ఇప్పుడు హీరోయిజం జీరోయిజంగా మారిందని ధర్మవరం అధికారపార్టీ నాయకులు గుర్తించాలని హితవుపలికారు. తాను ఎంఎల్ఎగా ఉన్నప్పుడు తన అనుయాయుడు ఏ తప్పుచేసినా దండన ఉండేదన్నారు. నేడు అది లేకపోవడంతో ధర్మవరంలో దైర్జన్యకర పరిస్థితులు పెచ్చుమీరుతున్నాయని వాపోయారు. అధికారపార్టీ నాయకుల దుచర్యలు ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కేపరిస్థితి లేదన్నారు. సమరసింహారెడ్డిపై దాడికి పాల్పడిన జడ్పి వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకరరెడ్డి, మారుతీ తదితరులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశ సైనికుడిపైన దాడి చేస్తారా..

- వైసీపీ నేత, జడ్పి వైస్ చైర్మన్ కామిరెడ్డి పల్లి సుధాకర్‌రెడ్డిపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం
- ఆసుపత్రిలో ఆర్మీ జవాన్ సమరసింహారెడ్డిని పరామర్శించిన పరిటాల శ్రీరామ్





జవాన్‌ను పరామర్శిస్తున్న పరిటాల శ్రీరామ్

అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో

కేవలం వాహనం అడ్డు తీయమన్నందుకు ఒక ఆర్మీ జవాన్‌ను మారనా యుధాలతో దాడి చేసి గాయపరుస్తారా అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం మం డలం తుమ్మల గ్రామంలో జాతర సందర్భంగా ఏర్పడిన చిన్నపాటి గొడవ నేపథ్యంలో వైసీపీ నేత జడ్పి వైస్ చైర్మన్ కామిరెడ్డి సుధాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరు మీద శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సుధాక ర్‌రెడ్డి చేతుల్లో గాయపడిన ఆర్మీ జవాన్ సమరసింహారెడ్డిని గత అర్ధరాత్రి అనంతపురం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లతో చర్చిం చి చికిత్సలు అందించడంతోపాటు బుధవారం ఉదయం పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తుమ్మల గ్రామంలో మంగళవారం జరిగిన జాతర కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్‌ను స్థానికంగా ఉన్న నేతలు ఆహ్వానించారు. అయితే అక్కడ ఊరి పెద్దలంతా కలిసి వాహనాలు గ్రామంలోకి రాకూడదని ప్రజలకు ఇబ్బంది కలగకూడదని నిర్ణయించారు. కానీ జడ్పి చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి తన వాహనాన్ని మిగతా 4 లో

## కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన పురం బిజెపి నాయకులు


కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

హిందూపురం టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కు మార్‌రెడ్డి ఇటీవల బిజెపిలో చేరిన క్రమంలో బుధవారం హిందూపురం భారతీయ జనతాపార్టీ నాయకులు విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులతో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని హిందూపురం పర్యటనకు కూడా వస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డిపి పార్థసారధి, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్‌కుమార్, పట్టణాధ్యక్షులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మెప్పు కోసమే కొడాలి నాని వ్యాఖ్యలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం, ఏప్రిల్ 12 ప్రభాత వార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మెప్పు కోసమే గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. కొడాలి నాని వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సహకారంతో కొడాలి నాన్ని ఎమ్మెల్యేగా ఎదిగి ఇప్పుడు రాజకీయ ఓనమాలు నేర్చిన చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కొడాలి నానికి జూదంతో సంబంధం వుంది కాబట్టే గేమ్స్ ఆడుకొమ్మని చెప్పాడంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పబ్జి గేమ్, కొడాలి నాని క్యాసినో, మరో మంత్రి పేకాట, ఇంకొకరు మట్కా, జూదం అలవాటు వున్న వైసిపి ఎమ్మెల్యేలు ఇలా కాక ఎలా మాట్లాడుతారన్నారు. కొడాలి నానికి మ ంత్రి పదవి పోయిన తరువాత జగన్ మెప్పు కోసం టిడిపి నాయకులపై నోరు పారేసుకుంటున్నాడని గుడివాడ ప్రజలు కొడాలి నానికి తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి విజయం సాధించినప్పుడు కూడా జగన్ 175కు 175 స్థానాలు గెలుస్తామని ఎలా అంటారంటూ ఎమ్మెల్యే బాలకృష్ణ అనడంలో తప్పేముందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అంబికా లక్ష్మీనారాయణ, అనిల్‌కుమార్, నాగరాజు, డిఇ రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కమీషనర్


మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్

హిందూపురం టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ కమీషనర్‌గా ప్రమోద్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరావు నరసాపురంకు బదిలీ కావడంతో ఆ స్థానంలో పూర్తి స్థాయి కమీషనర్‌గా ప్రమోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి, పారిశుద్ధ్యం, వివిధ వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్‌కు ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## అనాథ పిల్లలకోసం ఆర్‌డీటి ఆధ్వర్యంలో స్పందించు సాయం అందించు


హుండీ లెక్కిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 12 ప్రభాతవార్త, : అనాధ పిల్లలకోసం ఆర్‌డీటి ఆధ్వర్యంలో స్పందించు సాయం అందించు కార్యక్రమానికి బాసటగా ఛేంజ్‌ఫర్ సొసైటీ టీం మెంబర్ చన్నమల్ల తనవంతు సాయంగా ప్రతి సంవత్సరం మీసేవాలో హుండీనివుంచి పేదపిల్లల కోసం ఆర్‌డీటిసంస్థ తలపెట్టిన హుండీ ద్వారా ప్రతిరోజు ఒక్కరూపాయి సంవత్సరంకు 365 రుపాయలు అందించే కార్యక్రమంకు మేముసైతం అంటూ దాతల ద్వారా పేదపిల్లలకు అండగా నేను సైతం అంటు ప్రజా సేవలో ఛేంజ్‌ఫర్ సొసైటీ టీం ముందుకు సాగుతుంది

## కూలీల శాతం పెంచకపోతే చర్యలు తప్పవు ఎంపిడీఓ వెంకట్‌నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 12 ప్రభాతవార్త, : కూలీల శాతం పెంచకపోతే చర్యలు తప్పవని ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అన్నారు. మండల ఎంపిడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉపాధి హామి సిబ్బంది మావేశంలో ఎంపిడీఓ మాట్లాడుతూ కూలీల శాతం తక్కువగావున్నందున ఉన్నతాదికారులు నుండి ఒత్తిడి వున్నందున ప్రతి ఒక్కరూ భాధ్యతతో కూలీల శాతం పెంచేలా చర్యలుతీసుకోవాలని అన్నారు. ఉపాధిహామి పనులలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిలో అప్పస్వామి, జేయి జయప్రకాష్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు. అనంతరం పిల్లలపల్లి సచివాలయంను తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు ప్రతిఒక్కరూ తప్పకుండా రోజు 10గంటలకే బయోమెట్రిక్ వేయాలని అన్నారు

## పాంచజన్య విద్యార్థిని ప్రతిభ


విద్యార్థికి బహుమతి అందచేస్తున్న శ్రీనివాసులు

హిందూపురం టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పట్టణంలోని పాంచజన్య విద్యార్థిని రేణుప్రియ నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థి రేణుప్రియను పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు అభినందిస్తూ నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ వారు పంపిన నగదు, బహుమతిని విద్యార్థికి అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో నందకుమార్, భాస్కర్, గాయత్రి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి


మృతి చెందిన సుధాకర్

హిందూపురం టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : హిందూపురం పట్టణంలోని బోయపేటలో బుధవారం ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని సుధాకర్ (32) అనే యువకుడు మృతి చెందాడు. మృతుని తల్లి వాణి పోలీసులకు తెలిపిన వివరాలు మేరకు సుధాకర్ ఐటిఐ వరకు చదివి ఉద్యోగం రాక గత పది సంవత్సరాలుగా చెడు వ్యసనాలకు బానిసయ్యాడని మద్యం సేవించడానికి తరుచూ డబ్బులు తనతో గొడవపడేవాడని మద్యం సేవించి జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసైన క్రమంలో సుధాకర్‌ను మందలించి ఇంటిపైన వున్న గదిలో వుండాలని సూచించామన్నారు. ఈ క్రమంలో సుధాకర్ గదిలో బుధవారం మంటలు చెలరేగడంతో తన కుమార్తె గమనించి తనకు చెప్పిందన్నారు. తాను వెళ్లి చూసేసరికి అప్పటికే సుధాకర్ మంటల్లో చిక్కుకుని మృతి చెందాడన్నారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి

-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఇక్బాల్


కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి ఇక్బాల్

లేపాక్షి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంఎల్‌సి ఇక్బాల్ పేర్కొన్నారు. బుధవారం రాజీవ్‌కాలనీ, లేపాక్షి గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ఇంటి యజమానులకు వివరించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వున్న తేడాను వారికి తెలియచేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్‌ఎంపిపి అంజనరెడ్డి, లీలావతి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు ప్రభాకర్‌గౌడ్, మాజీ సర్పంచు తిప్పన , ప్రభాకర్‌గౌడ్, చంద్ర, ప్రసాద్, వాల్మీకి రాజు, శంకరప్ప, వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి సాగులో ఒకరు.. పాసు బుక్కులో మరొక్కరు

- వీరిద్దరిలో ఎవరికి హక్కు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలో రెవెన్యూ రికార్డులు తారు మారు కావడంపై పలువురు రైతులు భయబ్రాంతులకు గురై కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని వారు తెలిపారు. ఒకే సర్వే నెంబర్‌పై రెండు పాసు బుక్కులు, దానికి తోడు భూమి సాగులో ఒకరు పాసుబుక్కులో ఒకరు ఉన్నందున రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సర్వే నెంబర్‌లో పట్టాదారు పాసుబుక్కు పొందిన వారు బ్యాంకులలో రుణాలు తీసుకున్నారని, అయితే రెవెన్యూ రికార్డులు, సీలింగ్ భూములు, అసైన్‌మెంట్ భూములు, చుక్కల భూములు, రిజిస్ట్రేషన్ భూములు తక్కువ ఖాతా నెంబర్లు ఎక్కువ కావడంతో ఇందులో అసలైన రైతులు ఎవరని, నకిలీ రైతులు ఎవరని రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు. మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో అవకతవకలు ఉన్నాయని వారు తెలిపారు. ఎవరి భూమి ఎవరి సాగులో ఉంది, ఎవరు పేరపై ఆన్‌లైన్ రికార్డులు ఉన్నాయో.. దిక్కు తెలియక పలువురు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంపై ఫిర్యాదు


ఎంపిడీఓకు ఫిర్యాదు చేస్తున్న సర్పంచు దొనప్ప

డి.హిరేహాళ్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండలంలోని పులకుర్తి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంటు దివ్వ విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రామ సచివాలయం సర్పంచు కురుబదొనప్పఎంపిడీఓ భాస్కర్ బాబుకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన గ్రామస్థులతో కలసి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓంపిడీఓను కలుసుకుని రాత పూర్వకడగా ఫిర్యాదు అందించారు. సచివాలయంకు వేళకు రాకపోగా సచివాలయంకు వివిధ పనులపై వచ్చిన ప్రజలు, సంక్షేమ పథకాల లబ్దిదారులతో అనుచితంగా ప్రవర్తిస్తూ గొడవలకు కారణమవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత పది నెలలుగా పి.హెచ్.రత్నమ్మ, కుంబన్నగారి కెంచమ్మ, కురుబ లక్ష్మి, శ్రీదేవి, భాగ్యమ్మ , గుండమ్మగారి రత్నమ్మ, బోయ యల్లమ్మ లకు వితంతు పింఛన్లు అందడంలేదని దీనికి కారణం వెల్ఫేర్ అసిస్టెంటే కారణమని లబ్దిదారులు తనకు అర్జీ ద్వారా ఫిర్యాదు చేశారని ఆయన ఫిర్యాదులో తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంకు సర్పంచి అన్నా, ప్రజలన్నా ఎలాంటి గౌరవంలేదని ఆమె వల్ల తమ సచివాలయ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకపోగా ఉన్న పథకాలు ఊడుతున్నాయని ఆయన విలేకరులతో ఆవేధన వ్యక్తం చేశారు. వితంతు పింఛన్ల కోసం లబ్దిదారులు సచివాలయం, వెల్ఫేర్ అసిస్టెంటు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా న్యాయం జరగలేదని ఉన్నతాధికారులైనా నా విన్నపాన్ని, మా లబ్దిదారుల బాధను గుర్తించి అర్థం చేసుకుని తమకు న్యాయం చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అభివృద్ధికి అండ దండ అందించండి


కాదలరులో హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు


గొడిసెలపల్లిలో రవి ఆధ్వర్యంలో గడప గడపకు


మలపనగుడిలో సర్పంచు రుద్రేష్ ఆధ్వర్యంలో గడప గడపకు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 12 ప్రభాత వార్త : అభివృద్ధికి సంక్షేమంకు అండ దండ అందిచి మీ ఆర్థిక అభివృద్ధికి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవాంద్రనాథ్‌రెడ్డి, కాదలూరు సర్పంచు సలహాదారులు హనుమంతరెడ్డి, మలపనగుడి సర్పంచు బోయ రుద్రేష్ పిలుపు నిచ్చారు. బుధవారం మలపనగుడి, కాదలూరు, గొడిసెలపల్లి గ్రామాల్లో మా నమ్మకం జగనన్న- మా భవష్యత్తు జగనన్నే కార్యక్రమంలో వారు గృహ సారథులు, వలంటీర్లు, వైకాపా కార్యకర్తలు, నాయకులతో కలసి గడప గడపకు వెళ్ళి జగనన్న స్టిక్కర్లు కరిపించి మంజూరు చేసిన సంక్షేమ పథకాలకు సంబందించిన కరపత్రాలు లబ్దిదారులకు పంఫిణీ చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మీకు ఏమిచ్చింది జగనన్న ప్రభుత్వ ఏమిచ్చింది మీ అభివృద్ధి ఎలా తోడ్పాటును అందించింది అన్న అంశాన్ని బేరుజీ వేసుకుని మీ అభివృద్ధికి మరోసారి మీ బిడ్డ జగనన్నకు అండగా నిలువాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గోవర్ధన, యల్లప్ప పాల్గొన్నారు.

## భక్తితోనే మానవులకు ముక్తి


మారెమ్మ అమ్మవారి వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు


అమ్మవారికి పూజలు చేయిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హిరేహాళ్ ఏప్రిల్ 12 ప్రభాత వార్త : భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఈ సత్యాన్ని మనమందరం దృష్టిలో ఉంచుకోవాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందని రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తెలిపారు. బుధవారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, మిత్రులు, ఆ సేవా సమితి సభ్యులతో కలసి రాయదుర్గం మండలం కెంచానపల్లి లో జరిగిన ఊరుమారెమ్మ జాతరకు ఆ గ్రామ సర్పంచి భారతి, గ్రామ పెద్దలు ఆంజనేయలు, అజ్జైటెలర్ రఘు, దేవరాజు, గోవిందరాజులు తదితరులు ఆహ్వానం మేరకు తరలివెళ్ళి అమ్మవారి వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మ వారికి ప్రత్యేపూల అనంతరం కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భగా ఆహ్వానితులు ఆ సేవాసమితి అధ్యక్షులను, సభులను, మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతు రాజకీయ పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అ్మవారి వేడుకల జరుపుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండ గ్రామస్థులందరు ఐకమత్యంతో మెలిగి అమ్మవారి కృపకు ప్రాత్రులు కావలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరిస్వామి, శంకర్, గోపాల్, బయన్న, మురళి, మంజునాథ, వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, సభ్యులు సిద్దలింగప్ప, ముత్తయ్య, వాల్మీకి జోగప్ప, మిత్రులు పైగేరి హామాలీ యూనియన్ అధ్యక్షులు గురుమాల్ శ్రీనివాసులు, గాజుల బీమరాజు పాల్గొన్నారు.

## కూలీలను పెంచకపోతే వేట తప్పదు


సమావేశంలో మాట్లాతున్న ఎంపిడీఓ భాస్కర్‌బాబు


సమావేశంలో పాల్గొన్న ఎన్ఆర్ఈజీహెచ్ సిబ్బంది

డి. హిరేహాళ్ ఏప్రిల్ 12 ప్రభాత వార్త : మహాత్మా గ్రాంధీ జాతీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెంచకపోతే క్షేత్ర సహాయకులపై వేట తప్పదని ఎంపిడీఓ భాస్కర్ బాబు హెచ్చరించారు. బుధవారం మండల ప్రజాపరిక్షత్ కార్యాలయంలో ఏపీఓ ఓబుళప్ప ఎంపిడీఓ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సాంకేతిక సిబ్బంది క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం కేటాయించిన కూలీల సంఖ్య పేరగలేదని 16 పంచాయతీల్లో రోజు 5159 మంది కూలీలు ఉపాధి పనులు చేయాల్సి ఉందని అయితే ఆ సంఖ్య రోజుకు 1200ల మందికి మించడంలేదన్నారు. ఇలా అయితే తాము ఉన్నతాధికారులకు సమాధానం చెప్పుకోలేమని అట్లని మీమ్మల్ని విధుల్లో ఎంతో కాలం కొనసాగించలేమని వారం రోజులు మీకు గడువిస్తున్నామని మీ కిచ్చిన లక్ష్యం చేరుకోవాలని అలా చేరుకోని వారిపై వేట తప్పదని ఎవరి సిఫార్సు చేసినా ఖాతారు చేసే ప్రసక్తే లేదని ఆయన క్షేత్ర సహాయకులను, సాంకేతిక సిబ్బందిని హెచ్చరించారు. ఇందులో ఏపీఓ ఈసీ రవి, సాంకేతిక సిబ్బంది నరసన్న, శ్రీనివాసులు, సుధాకర్, గురుమూర్తి, వేణుగోపాల్, రామకృష్ణ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## వేసవి తాపం తీర్చేద్దాం


చెలివేంద్రం ఏర్పాటుచేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మానవత్వం పరిమళించిన వేళ మనసున్న మారాజు ఎందరికో వవేసవి తాపం తీర్చేందుకు తహశిల్దారు బసవకుమార్ సలహా మేరకు ముందుకొచ్చి చలివేంద్రం ఏర్పాటుచేశారు. బుధవారం మండల కేంద్రమైన డి.హిరేహాళ్ రెవెన్యూ కార్యాలయంలో తహశిల్దారు ఆధ్వర్యంలో జేసిఎస్ మండల కన్వీర్ రాళ్ళ తిమ్మారెడ్డి ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. మండలంలోని ఆయా గ్రామాలనుంచి వివిధ సమస్యలు, పనుల మీద తహశిల్దారు కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు మండుతున్న ఎండలకు దాహంతో ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో ఈ చెలివేంద్రం ఏర్పాటుచేసినట్లు దాత తెలిపారు. వేసవ పూర్తి అయ్యేదాకా చెలివేంద్రం కొనసాగిసామని ఆయన ఈ సందర్భగా తహశిల్దారు కార్యాలయంకు వచ్చిన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు కార్యలయం సిబ్బంది ఆర్.ఐ. రామాంజినేయులు తదతరులు, వైకాపా నాయకులు రాజేంద్రర్‌రెడ్డి, మేకల శ్రీనివాసులు, సింగాడి మంజునాథ, విశ్రాంతి విఏఓ విరుపాక్షిరెడ్డి పాల్గొన్నారు.

## సహకార సంఘాల ప్రైవేటీకరణను నిరశిస్తూ 17న ధర్నా


ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : సహకార సంఘాలను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం పూనుకుందని, పిఎసిఎస్ ప్రైవేటీకరించడాన్ని నిరశిస్తూ ఈ నెల 17న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం సిఐటియు కార్యాలంయలో సహకార సంఘాల ఉద్యోగులతో కలసి ధర్నాకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పిఎసిఎస్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి హరికృష్ణలు మాట్లాడుతూ, వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో 50 శాతం వాటాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూవైసిపి ప్రభుత్వం సహకార సంఘాల చట్టానికి సవరణచేసిందన్నారు. అలాగే ఈ సంఘాలను రైతుభరోసా కేంద్రాలలో విలీనం చేస్తూ మరో సవరణ బిల్లు అసెంబ్లీ ఆమోదించిందని, దీని వల్ల సహకార సంఘాల ఉద్యోగులు తీవ్రంగానష్టపోతున్నారన్నారు. దీంతో రైతులు కూడా ఇబ్బందులు పడుతారని, ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సహకారసంఘాల ఉద్యోగులు చేపట్టే ధర్నాలను రైతులు పాల్గొని విజయవంతంచేయాలన్నారు. కార్యక్రమంలోసంఘం అధ్యక్షులు ఆంజనేయులు, రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో కరెంటు స్తంభాన్ని ఢీకొన్న కారు

-తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘటన


జాతీయ రహదారిలోని కరెంటు స్తంభంను ఢీకొన్న కారు


కారు ఢీకొనడంతో విరిగిపడ్డ కరెంటు స్తంభం

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పట్టణ శివారు రాయంపల్లి క్రాస్ మార్కెట్ యార్డు చెక్‌పోస్టు వద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో బుధవారం తెల్లవారుజామున కారు వేగంగా వచ్చి కరెంటు స్తంభాన్ని ఢీకొనగా తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే..అనంతపురం వైపు నుండి నాగభూషణం అనే వ్యక్తి మరో ఇద్దరు మిత్రులతో కలిసి తన కారులో స్వగ్రామం బూదగవికి వెళుతుండగా కారు అదుపుతప్పి డివైడర్ పక్కనగల విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. దీంతో స్తంభం కూలిపోగా కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురూ సురక్షితంగా బయటపడ్డారు. అతివేగం, మద్యం మత్తే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

## నెరమెట్లలో అగ్నికు ఆహుతైన మొక్కజొన్న పంట

-2.5 ఎకరాల్లో కోత దశలోని పంట కాలిపోవడంతో రూ.2 లక్షలు నష్టం

-పరిహారం అందించి ఆదుకోవాలంటున్న బాధిత రైతు సంజీవరెడ్డి


అగ్నిప్రమాదంలో దగ్ధమైన మొక్కజొన్న పంట

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో బుధవారం మధ్యాన్నం జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన సంజీవరెడ్డి అనే రైతు 2.5 ఎకరాల్లో సాగు చేయగా కోత దశలోవున్న మొక్కజొన్న పంట దగ్ధమైంది. గ్రామ శివారు హెచ్ఎల్‌సీ కాలువ పక్కనగల చేనులో ఒక్కసారిగా మంటలు ఎగసిపడి రైతు గమనించేలోగానే మంటలు పంటనంతటినీ దహించి వేశాయి. ఈ సందర్భంగా రైతు సంజీవరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో పంటను కోసి మార్కెట్‌కు తరలిద్దామనుకుంటే ఇంతలోనే అగ్నిప్రమాదం జరిగి చేతికందిన పంట నోటికందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు ఎలా నిప్పంటుకుందో తెలియడంలేదని ఈ ప్రమాదంలో దాదాపు 2 లక్షల రూపాయలు నష్టపోయానని పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకొంటున్నాడు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ క్యాంపస్ సెలక్షన్స్ డ్రైవ్‌లో 31 మంది విద్యార్థుల ఎంపిక

-24 రోజుల శిక్షణ అనంతరం చెన్నైలోని సంస్థ అసెంబ్లింగ్ యూనిట్‌లో విధులు


క్యాంపస్ సెలెక్షన్స్ డ్రైవ్‌లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులు, కళాశాల అధికారులు

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం చెన్నైకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ ్స డ్రైవలో 31 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌కు డిప్లొమో ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్‌కు చెందిన 41 మంది విద్యార్థులు హాజరుకాగా వారికి కంపెనీ మోబిలైజేషన్ అధికారి అరుణ్‌కుమార్, మోబిలైజేషన్ కో ఆర్డినేటర్ రాజారామ్ బృందం రాత, మౌకిక పరీక్షలు నిర్వహించారన్నారు. ఎంపికైన విద్యార్థులకు కంపెనీ ప్రతినిధులు దృవపత్రాలను అందజేశారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 24 రోజుల శిక్షణ అనంతరం చెన్నై ఒరగదమ్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ అసెంబ్లింగ్ యూనిట్‌లో విధుల్లో చేరనున్నారన్నారు. ఇందుకుగాను వారికి నెలకు 17,300 రూపాయల జీతం, సంవత్సరానికి అదనంగా మరో 12,000 రూపాయల పారితోషికం, ఉచిత ఆహారం, రవాణా సౌకర్యాలు కల్పించబడుతాయని కంపెనీ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అందజేసిన దృవపత్రాల్లో ఈ విషయాలను స్పష్టంగా పొందుపర్చబడిందన్నారు. క్యాంపస్ సెలక్షన్స్ డ్రైవ్‌కు హాజరైన అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ మోబిలైజేషన్ అధికారి అరుణ్‌కుమార్, మోబిలైజేషన్ కో ఆర్డినేటర్ రాజారామ్‌లను కళాశాల తరపున మేళతాళాల మధ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, శిక్షణ, ప్రాంగణ నియామకాధికారి ఎస్.అలీహాప్ హుసేన్, సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా॥ఎస్.సులోచన తదితరులు పాల్గొన్నారు.

## లత్తవరం తండాలో ఇద్దరు చిన్నారులపై పిచ్చికుక్క దాడి..!

- తీవ్రగాయాలపాలైన చిన్నారులకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

- గ్రామంలో పిచ్చికున్న స్వైర విహారంతో ఆందోళనలో ప్రజలు



పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన సుంకేనాయక్ , గాయపడిన మాధవిబాయి

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండల పరిధి లోని లత్తవరం తండాలో బుధవారం ఇద్దరు చిన్నారులపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. ఉదయం గ్రామానికి చెందిన రమేష్‌నాయక్, షామిని దంపతుల కొడుకు సుంకేనాయక్‌పై దాడికి తెగబడిన పిచ్చికుక్క ఇష్టమొచ్చినట్లు కరచి కండను పీకడంతో తీవ్ర రక్తగాయాలయ్యాయి. మధ్యాన్నం 12 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన వారి సమీప బంధువు అంజినేయులు నాయక్, జ్యోతిబాయి కుమార్తె మాధవిపై దాడి చేసిన పిచ్చికుక్క దాడిచేసి గాయపర్చింది. దీంతో వారిని తల్లిదండ్రులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా అందుబాటులోవున్న వ్యాక్సిన్‌వేసి వారికిచికిత్సనందించగా వారు కోలుకొంటున్నారు. అయితే గ్రామంలో పిచ్చికుక్కస్వైరవిహారం మాత్రం కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలోంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని పిచ్చికుక్క ఎప్పుడు ఎక్కడుంటుందో తెలియడంలేదని గాలింపునిర్వహిస్తున్నామని అంటున్నారు.

04ATP12_04ATP12.qxd 12-04-2023 PM 11:16 Page 1



# మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరువవద్దు

## మరోసారి జగనన్నను సిఎంను చేద్దాం - మహిళాభ్యున్నతే జగనన్న లక్ష్యం

## ఆసరా మెగా చెక్కు పంపిణిలో ఎంఎల్ఏ కేతిరెడ్డి

బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనే ఉద్దేశ్యంతో మంచి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డిని ఎవ్వరూ మరచిపోవద్దని, రెండవసారి ముఖ్యమంత్రిని చేసుకు నేందుకు శ్రమిద్దామని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు ఆసరా పథకం కింద మూడవ విడత మెగా చెక్కును ఆయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఆసరా, చేయూత 0వడ్డీ పథకాల ద్వారా మండలానికి మూడు విడతలుగా రూ. 33కోట్లు మహిళల ఖాతాలోకి జమచేశారన్నారు. ఆసరా మూడవ విడతలో 6485 మందికి రూ. 5.63కోట్ల నగదు విడుదల య్యిం దన్నారు. చంద్రబాబునాయుడి మాటలు నమ్మి మరోసారి మహిళలు మోస పోవద్దన్నారు. రాష్ట్రంలో పేదలు, మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇంతటి సంక్షేమం అందిస్తు న్నా ప్రతిపక్షాలు ఓర్వలేక అనేక విమర్శలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తు న్నారన్నారు. రాజకీయ చరిత్రలోనే ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి నిరంతరం కృషిచేస్తున్నారని, అమ్మఒడి, ఆసరా, చేయూ త, కాపునేస్తం, ఈబిసి నేస్తం వంటి అనేక సంక్షేమపథకాలు అమలులోకి తీసుకువచ్చారన్నారు. ఇటువంటి సంక్షేమ సారధిని ఎవ్వరూ మరచిపోవద్దని, రెండవసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాల న్నారు. జగనన్న నువ్వే మాభవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వస్తున్నామని, మేము చేసిన సహాయం, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి పొందిన లబ్ధిని వివరిస్తూ మరోసారి ఆశీర్వదించాలని కోరుతు న్నా మని, టిడిపి ప్రభుత్వం వున్నప్పుడు ఏమి చేయలేక చెప్పుకునేందుకు ఏమి లేక ప్రజల ముందుకు వెళ్లలేకపోతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి తన యుడు నారాలోకేష్ పాద యాత్రలో తండ్రిపేరు చెప్పకో లేని స్థితిలో తాత పేరు చెప్పుకుం టూ కాలయాపన చేస్తున్నా రని విమర్శించారు. పాద యాత్రలో ఏవర్గం కష్టా లు తెలుసుకోకుండా విమ ర్శలకే ప్రాధాన్యతను ఇస్తూ యాత్ర కొనసాగిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తు న్నా ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరచిపోకుండా అండగా వున్నంత కాలం సంక్షేమపథకాలు అమలు చేస్తూనే వుంటామన్నారు. రాబోయే ఎన్నిక లలో తోడేళ్ల గుంపును ప్రజలు బెదరగొట్టాలని, వారు చెప్పే కళ్లబొల్లి మాట లను నమ్మవద్దని హితవు పలికారు. అనంతరం మహిళలతో కలసి జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆసరా మూ డో విడత మెగా చెక్కును విడుదల చేశారు. అంతకు ముందు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి వెంగళరెడ్డి, జెడ్పిటిసి కోటి సుధ, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, డిపిఎం చేయూత రమణప్ప, ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వరరెడ్డి తదితరులు ప్రభుత్వ పాలన, మహిళలకు ఇస్తున్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి, ఏపిఎం సుదర్శన రాజు, వైకాపా జిలాల అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బయ పరెడ్డి, సర్పంచులు అక్కిం కాశమ్మ, చల్లా కరుణాకరనాయుడు, పద్మావతి, బండి వరలక్ష్మి, రాజశేఖరరెడ్డి, భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు రామాంజినమ్మ, ప్రభు కుమారి, వైకాపా నాయకులు, కార్య కర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మెగా చెక్కును పంపిణి చేస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

# జగన్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి..!

## - ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - మోపిడి గ్రామంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వ

ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో బుధవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తల కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు గడిచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వ్యక్తిగత లబ్ధిని వివరించే బ్రోచర్లను అందజేసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయనంత మేలును వైసీపీ ప్రభుత్వం చేస్తోందని ఈ విషయాన్ని ప్రజలు బేరీజు వేసుకొని వైసీపీను బలపరుస్తున్నారన్నారు. మా ప్రభుత్వ హయాంలో వైసీపీ ప్రభుత్వంలో కంటే ప్రజలకు ఎక్కువ లబ్ధి చేకూర్చామో ఆయా పార్టీల పెద్దలు గుండెలుమీద చేయి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనను గత ప్రభుత్వాలు ఎప్పుడూ చేయలేదని అరకొరగా అమలు చేసిన సంక్షేమ కార్యక్ర మాల ద్వారా లబ్ధి చేకూర్చడానికి కూడా జన్మభూమి కమిటీలు, మధ్యవర్తు లతో డబ్బులు దండుకు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ బి.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎంపీడీఓ చంద్రమౌళి, పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం. అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకొంటున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

## - సమస్యలు పరిష్కరించడమే వైకాపా లక్ష్యం - విద్య, వైద్యానికి పెద్ద పీట - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

కదిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 4, 5 వార్డుల పరిధిలోని పంచాయితీ రాజ్ ఆఫీస్, వైఎస్ఆర్ పార్కు, చర్చి వీధి తదితర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వార్డుల పరిధిలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభు త్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. వార్డుల పరిధిలో వివిధ రకాల సమస్యలను ప్రజలు వివరించారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనస్సుతో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ.. 33కి పైగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి డిపిటి ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యానికి గతంలో ఏనాడూ లేని విధంగా పెద్ద పీట వేస్తున్నామని నాడు-నేడు కార్యక్ర మం ద్వారా కార్పోరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని అందజేస్తున్నామన్నారు. కరోనా విపత్కర సమయం లో ప్రజలకు మెరుగైన వైద్యసేవ లు అందజేశామని గుర్తు చేశారు. ప్రజలు అన్నింటినీ గమనించి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికే అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజుమున్నీసా సాధిక్, కమిషనర్ శ్రీహరి బాబు, కౌన్సి లర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# కులగణన నిర్ణయం జగన్ మానవతా వాదానికి ప్రతిరూపం

## - ఇది కాదా పూలేకి నిజమైన నివాళి..? - బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ

అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో

రాజకీయం అంటే సేవ, రాజకీయం అంటే మానవ సంబంధం అని నమ్మిన వడే జగన్. అందుకే రాష్ట్రంలో గల 1390 బిసి కులాలలో స్వాతంత్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న, ఎన్నో కులాలు ఇంకా చట్టసభలలో అడుగుపెట్టక, సామాజిక, రాజకీయ న్యాయం జరగక వెనుకబడి ఉన్నారన్న ఉన్నత ఆశయంతో కుల గణన చేయాలని, అలాంటి ఆశయం కోసమే జీవితాన్ని త్యాగం చేసి మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినం నాడు నిర్ణయించడం చారిత్రా త్మకం. ఇదే అతనికి నిజమైన నివాళి. ఇప్పటికే బిసిలు కాదు, వీరు శ్రామికులు వీరి శ్రమ ఫలితమే ప్రజలందరి జీవనం అని తేట తెల్లం చేసిన మొట్టమొదటి రాజకీయ నాయకుడు జగన్. అందుకే ఆ వర్గాలకు కాపాడుకుంటేనే దేశం మరింత పరోగాభజవృద్ధి చెందుతుందని నమ్మినవాడు కాబట్టే, కుల గణనతోనే అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని నమ్మి, ఇప్పటికే కుల గణన చేయాలని కేంద్రాన్ని కోరడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానం కూడా చేసి తన చిత్తశుద్దిని చాటుకున్నాడు. అంతటితో ఆగక గతంలో ఏ బహుజన ముఖ్యమంత్రి చేయని విధంగా తన మంత్రివర్గంలో, స్థానిక సంస్థలలో, నామినేటెడ్ పదవులలో, చివరికి కాంట్రాక్టులలో సైతం బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి ఆచరణలో చూపించాడు. ఇంతకన్నా బహుజనులకు నమ్మదగిన ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గానీ ఉంటాడా.. అంతటితో ఆగక దేశంలోనే ఆదర్శంగా మొదట నేనే కులగణన చేపడతానని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం కాదా..? ఇది చూసి బహుజనులు ఔరా ఇది కదా మేము ఆశించిన సామాజిక సమానత్వం అని, అన్ని రోజులకు పైను న్న అంబేద్కర్, పూలే ఆత్మలు శాంతించి నాయి అంటూ జగనన్నను వేయి నోళ్లతో ఆశీర్వదిస్తు న్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అణగారిన, బడుగు బలహీన వర్గాలను అన్ని కులా లలో ఉన్న పేదలను అక్కున చేర్చుకుటున్న విధా నంతో పెత్తందారి ప్రతిపక్షాలు విషయం కక్కుతున్నాయి. 100 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కోసమే త్యాగాలు చేసిన కమ్యు నిస్టులు సైతం ఆపంచనే చేరడం వల్ల వాటి ఉనికే లేకుండా పోతున్నది. ఇది గుర్తెరగని కమ్యునిస్టు మేధావులు వక్ర భాష్యం చెబుతున్నారు. ఇప్పటికైనా మేల్కొంటే ప్రతి లేకుంటే వారికి అదోగతే. కుల గణన వల్ల కులాల వారీగా నిధులు, నియా మకాలు, విద్య, రాజకీయ, నామినేటెడ్ పదవులు, బడ్జెట్ కేటాయింపులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సైతం అందరికీ సమానంగా అందుతాయి. అందుకే బహు జన సోదరులారా ఒక వస్తువు తన దగ్గర ఉన్నంతవరకు దాని విలువ తెలియదంటారు. తీరా పోగొట్టుకున్న తర్వాత అందలా రుస్తారు. అట్లనే జగన్ లాంటి మానవతావాదిని పోగొట్టు కుంటే ఏం జరుగుతుందో ఆ తర్వాత అంగలార్చిన నిష్ఫలం, అందుకే జగనన్నను కాపాడుకుందాం సమ సమాజాన్ని స్థాపించుకుందాం అని కెవి.రమణ పేర్కొన్నారు.



కెవి.రమణ

# చికిత్స పొందుతున్న నాయకున్ని పరామర్శించిన మాజీమంత్రి

బత్తలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆర్డీటి ఆసుపత్రిలో రాప్తాడు మండలం హంపాపురం గ్రామాఇకి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మండల బోయ నాగరాజు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మాజీమంత్రి పరిటా ల సునీతమ్మ ఆసుపత్రికి విచ్చేసి పరామర్శించారు. బుధవారం ఆసుపత్రికి వచ్చిన ఆమె నాగరాజును పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుస ుకున్నారు. వైద్యులతో నాగరాజు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని కోరారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్డీటి వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. మాజీమంత్రి వెంట తెదెపా బిసి రాష్ట్ర కమిటి కార్యదర్శి ఎర్రగుట బోయ నారాయణస్వామి, హంపా పురం ఎంపిటిసి రవి, నాగరాజు, సో ము, సీతారామయ్య, గం టాపురం అప్పస్వామి తదితరులు వున్నారు.



నాగరాజురను పరామర్శిస్తున్న మాజీమత్రి పరిటాల సునీతమ్మ



ఫాదర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న పరిటాల సునీతమ్మ, తదితరులు

# భవనాన్ని ప్రారంభించిన ఎంఎల్‌సి, ఎంపిలు

హిందూపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో దాదాపు 8 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మించిన పాఠశాల అనుబంధ భవనాన్ని బుధవారం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌లు ప్రారంభించారు. అదేవిధంగా మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు తన సొంత ఖర్చుతో మినల్‌వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తానని వైకాపా నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి, ఎంపి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపిలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ ఇంద్రజ, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి, ఎంపిలు

# నవరత్నాల పేరుతో నట్టేట ముంచుతున్న జగన్ - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జగనన్న మా భవిష్యత్తు అనే బదులు జగనన్నే మోసం అని పెట్టుకుంటే బాగుటుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పల్లె విలేకరులతో మాట్లాడుతూ, ఈ నాలుగేళ్ళలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఏమిచేసిందని ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రశ్నించారు. జగన్ నవరత్నాల పేరుతో ప్రజలను నట్టేట ముంచారని, ఇష్టానుసారం ధరలు పెంచి 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు లాక్కుం టున్నట్లు ఉందన్నారు. ఇసుక, స్టీలు, మద్యం, గ్యాస్, విద్యుత్ చాఈర్జలు విపరీతంగా పెంచేసి నిత్యవసర వస్తువులను సామాన్యుడు కొనలేని స్థితికి తెచ్చా రన్నారు. మేనిఫెస్టోలో పింఛను రూ.3 వేలు అని చెప్పి మోసం చేశారని, అన్నా క్యాంటీన్ రద్దు చేశారని, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, నిరుద్యోగ భృతి ఇలా పేదలకు అందే పథకాన్ని రద్దు చేవాం న్నారు. అప్పుల మీద అప్పులు తెచ్చి ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇవ్వలేని స్థితికి ఈ ప్రభుత్వం చేరుకుందన్నారు. ఈ రోజున సగటున రాష్ట్రంలో ప్రజలందరికీ తలకు రూ.3.70 లక్షల అప్పు పడుతోందన్నారు. టి ట్కో గృహాలకు నేటికి మోక్షం లేదని, ఇప్పుడు పేదల కు ఒక సెంటు స్థలం లో ఇల్లు కట్టిస్తున్నాని చెబుతున్నా, ప్రభుత్వం ఎక్కడైనా పూర్తీ చేసిందా? అని ప్రశ్నించారు. అనుభవం లేని వాడు లారీతోలితే ఎలా ఉంటుందో జగన్ పాలన అలాఉందని విమర్శించారు. అధోగతి పాలైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు కోనంకి గంగాధర్, దార పునేని చంద్రశేఖర్, గూడూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# జనసంద్రం సగం ఖాళీ..!

( మొదటి పేజీ తరువాయి ) చెప్పిన నాయకులు సగం కూడా నింపలేకపోవడం అగ్రనాయకులను కాసింత అసంతృప్తికి గురి చేసిందని చెప్పవచ్చు. ఫ్లెక్సీలపై దృష్టి సారించిన స్థానిక నాయకులు జన సమీకరణపై ఆ స్థాయిలో దృష్టి సారించలేదనే వాదనలు వినిపించాయి.

**ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలను పిల్లితో పోల్చిన లోకేష్..!**

తాడేపల్లిలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్ద పిల్లయితే, తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఓ చిన్న పిల్లి అని నారా లోకేష్ బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. నేను ఏమి మాట్లాడాలో, ఏమి మాట్లాడకూడదో ఈ తాడిపత్రి పిల్లి నాకు చెబుతుందట అని హేళనగా వ్యాఖ్యానించారు. ధర్మవరం ఎమ్మెల్యేకు అక్కడ నేను మాట్లాడిన తర్వాత ప్యాంటు తడిస్తే..ఇక్కడి ఎమ్మెల్యేకు నేను మాట్లాడక మునుపే ప్యాంటు తడిచిందని లోకేష్ అన్నారు. ఒకప్పుడు చిన్నకారులో తిరిగే తాడిపత్రి ఎమ్మెల్యే ప్రస్తుతం అన్ని కార్లలో ఎలా తిరగగలుగుతున్నారని ఆయన విమర్శించారు. తాడిపత్రి అంటే అభివృద్ధికి చిహ్నమని, గ్రానైట్ పరిశ్రమలకు పూర్వవైభవం తెస్తామని,అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ సారి తాడిపత్రి లో పచ్చ జెండా ఎగరాలని, ఇక్కడి ప్రజలు ఎంత మెజారిటీ ఇస్తే అంత అభివృద్ధి చేసి చూపిస్తామని లోకేష్ అన్నారు. మూతపడిన పరిశ్ర మలను తెరిపించాలని స్థానిక పరిశ్రమల యజమానులు లోకేష్‌కు వినతి పత్రం అందజేశారు. పాద యాత్రలో లోకేష్ వెంట తెదేపా మాజీ మంత్రులు అమర్‌నాథరెడ్డి, కాల్వ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, నాయకులు జేసీ అస్మి త్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి, పరిటాల శ్రీరామ్, ఉమామ హేశ్వరనాయుడు, ఎస్వీ రవీంద్రారెడ్డి, చవ్వా గోపాల్‌రె డ్డి తదితరులు ఉన్నారు.



ఖాళీగా కనిపిస్తున్న బహిరంగ సభాస్థలి

# అనంత ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాసరావు

( మొదటి పేజీ తరువాయి ) లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులనాయుడు, కె.ఆనం దబాబు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సభను పరిశీలించిన ఎస్పీ:** ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నార్పల పర్యటన నేపథ్యంలో సభా స్థలాన్ని ఎస్పీ కె.శ్రీనివాసరావు పరిశీలించారు. సభ ప్రదేశం, హెలీప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. తగిన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు జి.ప్రసాదరెడ్డి, శింగనమల సిఐ అస్రార్‌బాషా, రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**గుత్తి ఎఎస్ఐ అంత్యక్రియలకు హాజరైన ఎస్పీ:** గుత్తి ఎఎస్ఐ లూకయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి స్థానిక జెఎన్‌టియు రోడ్డులోని క్రైస్తవ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబం ధైర్యంగా ఉండాలని తెలియజేశారు.

# ప్లాస్టిక్ వాడక నిర్మూలన కోసం సహకరించండి

( మొదటి పేజీ తరువాయి ) ఫ్యాక్టరీలో సాంకేతిక పరిజ్ఞానంతో 1200 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో ఎలాంటి పొల్యూషన్ లేకుండా దానిని కాల్చివేస్తారనా న్నారు. వ్యాపారులకు, వినియోగదారులకు ఇప్పటికే సచివాలయ, ఎన్‌జిఓ, నగరపాలక సంస్థ అధి కారయంత్రాంగం సంయుక్తంగా షాపుల నిర్వాహకులతో పాటు ఇంటిం టికి తిరిగి ఈ ప్లాస్టిక్‌ను నిషేధానికి గల కారణాలను వివరించి సహకారించాలని విజ్ఞప్తి చేశారున్నారు. విక్రేతలతోపాటు విని యోగదారులు కూడా ప్లాస్టిక్ విని యోగం వల్ల ఏర్పడే నష్టాలను వివరించి చైతన్యం చేశామన్నారు. ఈ తరుణంలోనే పలుమార్లు షాపులను ఆకస్మిక తనిఖీ చేసి ప్లాస్టిక్‌ను సీజ్ చేయడంతో పాటు అపరాధ రుసుం విధించామన్నారు. అయితే కొందరు షాపుల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్లాస్టిక్‌ను రహస్య ప్రాంతాల్లో నిల్వ వుంచి విక్రయాలు చేస్తున్నారన్నారు. ఈ తరహాలోనే ప్రస్తుతం సీజ్ చేసిన ప్లాస్టిక్‌పై పక్కా సమాచారం అందడంతో దాడులు చేసి పెద్ద ఎత్తున (దాదాపు 3టన్నులు) స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే ఇప్పటికీ కొందరు హోటల్ నిర్వాహకులు, ఇతర వ్యాపార వర్గాలు ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారని, ఆకస్మిక దాడులు నిర్వహిం చినపుడు పట్టుబడితే జరిమానాతో పాటు శిక్షార్హు లు అవుతారని, కావున వ్యాపార, వినియోగదారులు ఈ ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని, నిరంతరం టాస్క్ ఫోర్సు టీం నిఘా వుంచి దాడులు నిర్వహిస్తుందని కమిషనర్ రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వైఎస్ జగన్‌పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే..!

( మొదటి పేజీ తరువాయి ) ఏం జరుగుతుందో.. చూస్తోంది. తాడిపత్రిలో రెచ్చగొట్టే ఫ్యాక్షన్ రాజకీ యం నేడు జరుగుతోందని నారా లోకేష్ విమర్శించారు. జగన్ పాలనలో రెడ్డి సామాజిక వర్గం కూడా బాధతులుగా మారారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు రెడ్లు ఎంతో కష్టపడ్డారు. ఆస్తులు కూడా కోల్పోయారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్పోరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా కేటాయిం చలేదని, మేము అధికారంలోకి వస్తే దామాషా ప్రకారం నిధులు కేటాయి స్తామని ఆయన వెల్లడించారు. రెడ్డి సామాజిక వర్గంప్రతి నిదులంతా టిడిపి హయా లంలో ఏం జరిగింది.. వైకాపా హయాంలో ఏం జరిగిందో గమనిచా లన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర పరువును ఏనాడూ దిగజార్చలేదన్నారు. చంద్రబా బు చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆయన కొనసాగం చారు. కానీ జగన్ రాష్ట్ర పరువును దిగజార్జారు. రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారు. యువత భవిష్యత్తు సర్వనాశనం చేశాడని, ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి కంపెనీలు, పరిశ్రమలు రాలేదని ఆయన విమర్శించారు. టీడీపీ అధికా రం లోకి వస్తే అక్రమ కేసులన్నీ మాఫీ చేస్తామని, తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై జుడీషియల్ విచారణ జరిపిస్తామని చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై శిక్ష పడేలా చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గం జగన్‌పాలనలో నరకం అనుభవిస్తున్నారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి సామాజిక వర్గం వారే ఆర్థికంగా నష్టపోయారని, రెడ్డి సామాజిక వర్గానికి సీఎం జగన్ ద్రోహం చేశారని విమర్శించారు. కులం పేరుతో మమ్మల్ని వాడుకుని వది లేశారని, రెడ్డి సోదరులు అంటున్నారని, వైసీపీ పాలనలో కనీసం గౌరవం దక్కలేదని, రెడ్డి సామాజిక వర్గం బాధపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు టీడీపీ అధికారంలోకి వస్తే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఆదారంగా చేసుకుని రెడ్లకు కూడా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వైసీపీ పాలనలో రెడ్లు బాగా నష్టపోయారని, టీడీపీ అధికారంలోకి వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అక్రమ కేసులు తొలగించాలని తదితర సమస్యలను విన్నవించుకున్నారు.

# ఇబిసి నేస్తం నగదు బదిలీ

( మొదటి పేజీ తరువాయి ) నేరుగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇబిసి నేస్తం సొమ్మును మహిళలు తమ ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారుల జాబితాలో లేని అర్హులు స్థానిక సచివాలయం లేదా వాలంటీర్ల ద్వారా తిరిగి పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ కార క్రమంలో మేయర్ వసీం, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఏడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, రజక కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ మీసాల రంగన్న, ఆర్టీసి రీజనల్ ఛైర్‌పర్సన్ మం జుల, నాటక అకాడమి ఛైర్‌పర్సన్ హరిత, వక్ఫ్‌బోర్డు ఛైర్‌పర్సన్ రిజ్వాన్, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని, జిల్లా బిసి సాధికార మరియు సంక్షేమ అధికారి ఖుష్బూకొఠారి, ఈబిసి నేస్తం లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నా రు. ఈబిసి నేస్తం వంటి నగదు బదిలీ కార్యక్రమాల వల్ల ఉత్పత్తి రంగంలో మహిళల పాత్ర గణనీయంగా పెరిగిందని శారదనగర్‌కు చెందిన జయకు మారి అన్నారు. దాదాపు మూతపడిన సూక్ష్మ పరిశ్రమను ప్రభుత్వ సహకారంతో తిరిగి నిలబెట్టుకోగలిగానని, నాలాంటి ఎంతో మంది మహిళలు సంపదను సృష్టించగలుతున్నారంటే అందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పట్ల అంకితభావంతో ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాలతో ఎన్నో కుటుంబాల్లో మహిళలు కుటుంబ జీవనాధారానికి ఉపయోగపడుతున్నామని ఆమె ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్ఆర్ ఈబిసి నేస్తం క్రింద 24.70 కోట్లు పంపిణీ

( మొదటి పేజీ తరువాయి ) విడత ఆర్థికసహాయంను బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమఅయ్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో పాటు డిఆర్ఓ కొండయ్య, మున్సిపల్ ఛైర్మన్ తుం గా ఓబుళపతి, ఉప ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, ఉపఛైర్మన్ తిప్పన్న, పుడా ఛైర్‌పర్స న్ లక్ష్మీనరసమ్మ, బిసి కార్పోరేషన్ ఎఇఓ ఆర్.విజయలక్ష్మి, మహిళలు ప్రత్య క్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వైఎస్ఆర్ ఈబిసి నేస్తం క్రింద రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణాలలోని నిరుపేద మధ్యవయస్సు కలిగిన మహిళల జీవనోపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు యేడాదికి రూ.15 వేల చొప్పున మూడు సంవత్సరాలకు రూ.45 వేలను వారి ఖాతాలలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం క్రింద గత యేడాది 2021-22కు గాను మొదటి విడత క్రింద 16,028 మంది మహిళల ఖాతాలకు రూ.24.04 కోట్లను జమచేయడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.24.70 కోట్ల మెగా చెక్‌ను కలెక్టర్ అంద జేశారు.

# దేశ సైనికుడిపైన దాడి చేస్తారా..

( మొదటి పేజీ తరువాయి ) రోడ్డుకు అడ్డంగా ఉంచాడు. ఈ నేపథ్యంలో ఆర్మీ జవాన్ సమరసింహారెడ్డి వాహనం ఎవరిదో పక్కకు తీయమని చెప్పా డు. దీంతో అక్కడే ఉన్న కామి రెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి నన్నే వాహనం తీయ మంటావా అంటూ గొడవకు దిగాడు. అయితే అక్కడ గ్రామస్తులు సర్ది చెప్ప దంతో సమస్య అక్కడితో ముగిసింది. కార్యక్రమం ముగిసిన తర్వాత సాయ ంత్రం సమరసింహారెడ్డి వంట సామాన్లను ధర్మవరం తీసుకొస్తుండగా మార్గ మధ్యలో కామిరెడ్డిపల్లికి చెందిన తన అనుచరులతో కలిసి వచ్చి అడ్డుకు న్నారు. అనంతరం సమరసింహారెడ్డిని తోటలోకి లాక్కెల్లి మారణాయుదా లతో ఇష్టం వచ్చినట్లు చితకబాదారు అతను శరీరం పూర్తి కదలలేదని పరిస్థితుల్లో ఉంది సమరసింహారెడ్డి వెంట వచ్చిన వారు పారిపోయి గ్రామస్తు లకు సమా చారం అందించారు. దీంతో వారు హుటాహుటిన అక్కడికి చేరు కుని బాధితున్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో సమరసింహారెడ్డిని అనంతపురం నగరంలోని పావని ఆసుపత్రిలో చేర్పించారు. పరిటాల శ్రీరామ్ అర్ధరాత్రి రెండు గంటల వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు. వైద్యులకి మెరుగైన చికిత్సలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బుధవారం ఉదయం కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సమరసింహారెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాటాడుతూ.. ఒక దేశానికి సేవ చేసే ఆర్మీ జవాన్‌ని చూస్తే ఎవరైనా గౌరవిస్తారని కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇలా దాడు లకు పాల్పడు తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డిపై ఆరు హత్య కేసులు ఉన్నాయని ఒక పచ్చి బాలింతతోపాటు ముగ్గురిని ఒకే రోజు చేసిన దుర్మార్గుడని శ్రీరామ్ అన్నారు. ఇసుక, గుట్కా రేషన్ బియ్యం దందాలలో కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి ఆరితే రి ఉన్నారని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే కేతిరెడ్డి పక్కన పెట్టుకుని తిరుగు తున్నారని అన్నారు. ఒక తల్లి తన ఒక్కగానొక్క కొడుకుని దేశం కోసం సైన్యంలోకి పంపిస్తే.. ఎమ్మెల్యే కేతిరెడ్డి అనుచరులు ఒక సైనికుడని చితక బాదే పరిస్థితిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే కేతిరెడ్డి ఏం సమాధానం చెబుతారని శ్రీరామ్ ప్రశ్నించారు. ఈ సంఘటనపై పోలీసులు సీరియస్‌గా తీసుకుని కామిరెడ్డి పల్లి, సుధాకర్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.